# బిజెపి,కూటమితో వైసిపి కుమ్మక్కు



**దెందులూరు ఆగస్టు 20 నవభూమి. :** ఎన్‌డిఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని బలపర్చడంపై దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి మాట్లాడుతూ భాజపా కూటమి కి అభ్యర్థికి ఎలా మద్దతిస్తారని ప్రశ్నించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి అభ్యర్థిని బలపరచాలన్న వైసిపి నిర్ణయం రాష్ట్ర ప్రజలను వంచనకు గురిచేయడమేనని ఆలపాటి నరసింహమూర్తి విమర్శించింది. మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఏ కూటమి దేశ వ్యాప్తంగా మత కల్లోలాలు సృష్టిస్తూ ప్రజల మధ్య విషబీజాలు నాటుతోందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అదానీ లాంటి కార్పొరేట్లకు ధారదత్తం చేస్తోందని, అటువంటి బిజెపి ఆర్ఎస్ఎస్‌ల కొమ్ము కాయడం అంటే లౌకికతత్వానికి, మత సామరస్యానికి భంగం కలిగించడమే అవుతుందని పేర్కొన్నారు. బిజెపి, ఎన్‌డిఏ కూటమి రాష్ట్రానికి తీవ్ర హానీ చేస్తోందని, గత 11 సంవత్సరాలుగా విద్రోహ పూరిత విధానాలు అనుసరిస్తోందని ప్రత్యేక హెూదా ఇవ్వలేదని, విభజన హామీలు అమలు జరపలేదని పేర్కొన్నారు. అఖరికి విశాఖ సీట్లు ప్లాంటు ప్రైవేటుపరం చేస్తున్నా రెండు ప్రధాన పార్టీలు గుడ్లప్పగించి చూస్తున్నాయని విమర్శించారు. ఒక్కొక్క డిపార్టుమెంటును 3ప్రైవేటుపరం చేసుకుంటూ పోతున్నా మాట్లాడటం లేదని, రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న ఇలాంటి ఎన్‌డిఏ కూటమికి వైసిపి ఎలా మద్దతు ఇస్తుందో రాష్ట్ర ప్రజలకు బహిరంగ వివరణ ఇవ్వాలని కోరారు. ప్రతిరోజూ ప్రజాస్వామ్యం కోసం, రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్న అంటూ చెబుతున్న వైసిపి ఎన్‌డిఏ కూటమికి వ్యతిరేకంగా గంభీరమైన ప్రసంగాలు చేస్తున్న వైసిపి అదే ఎన్‌డిఏ కూటమికి చెందిన ఉపరాష్ట్రపతి అభ్యర్థిని బలపర్చడం అంటే భాజపా పార్టీతో కుమ్మక్కు కావడం తప్ప మరొకటి కాదని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అలపాటి నరసింహమూర్తి అన్నారు

# గొల్లగూడెంలో పారిశుద్ధ్య పరిరక్షణ పనులు

## గ్రామ అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని పంచాయతీ కార్యదర్శి జాహ్నవి అపర్ణ



**దెందులూరు ఆగస్టు 20 నవభూమి :** పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గొల్ల గూడెం గ్రామ అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని గొల్ల గూడెం గ్రామ పంచాయతీ కార్య దర్శి అక్షింతల జాహ్నవి అపర్ణ అన్నారు. బుధవారం ద్వారకా తిరుమల మండలం గొల్లగూడెం గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణ పనులు పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి అక్షింతల జాహ్నవి అపర్ణ పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జాహ్నవి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ వర్షకాలంలో ఇంటి చుట్టూ మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలి తెలియజేశారు.

# వాహనదారులు అన్ని ప్రభుత్వ ట్రాఫిక్ అనుమతులు సక్రమంగా రికార్డులు కలిగి ఉండాలి

## మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌బి శేఖర్



**దెందులూరు ఆగస్టు 20 నవభూమి. :** అన్ని రకాల వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులను డ్రైవింగ్ లైసెన్స్ తో సహా కలిగివుండి ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని ఏలూరు దెందులూరు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శేఖర్ అన్నారు. బుధవారం 16 నెంబర్ జాతీయ రహదారి సోమవారపు పాడు ఆశ్రమం దెందులూరు గుండుగోలను సత్యనారాయణపురం అడ్డరోడ్డు వద్ద వాహనాలను తనిఖీ నిర్వహించారు. అతి వేగంగా వెళుతున్న రికార్డులు సక్రమంగా లేని వారికి అపరాధ రుసుం వేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ బి శేఖర్ మాట్లాడుతూ వాహనాలను మద్యం తాగి నడిపిన నిబంధనలకు వ్యతిరేకంగా వేగంగా వెళ్లిన ఓవర్ లోడ్ తో వెళ్లిన రవాణా శాఖ చర్యలు తీసుకుంటుందని తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని వాహనదారులకు సూచించారు.

# జోగన్నపాలెం బ్యాంకు అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుకు శుభాకాంక్షలు

## తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షులు మోతుకూరి



**దెందులూరు ఆగస్టు 20 :** జోగన్నపాలెం సహకార సొసైటీ బ్యాంక్ అధ్యక్షులుగా రెండవసారి బాధ్యతలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జోగన్న పాలెం గ్రామానికి చెందిన డాక్టర్ పసుమర్తి మధుబాబుకు దెందులూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ, దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు బొకే ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జోగన్నపాలెం సొసైటీ బ్యాంకు చైర్ పైర్సన్ గా నియమితులైన డాక్టర్ పసుమర్తి.మధు మరోక డైరెక్టర్ శ్రీరామవరం గ్రామానికి చెందిన కామిరెడ్డి ధర్మాచౌదరి మరో డైరెక్టర్ మేదినపాలెం గ్రామ మాజీ సర్పంచ్ గా పనిచేసిన సిరిశోళ్ల రంగారావు ని కలిసి బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేసిన దెందులూరు నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# యువత ధైర్యంలోనూ క్రమశిక్షణలోనూ పట్టుదలలోనూ ఆంజనేయస్వామిని ఆదర్శంగా తీసుకోవాలి

## ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆభయాంజనేయ స్వామికి పలు రాష్ట్రాల్లో పూజ నిర్వహించిన డిపిఆర్



**దెందులూరు ఆగస్టు 20 నవభూమి :** యువత చెడు వ్యసనాలు జోలికి వెళ్లకుండా తాను ఎంచుకున్న రంగాల్లోనే క్రమశిక్షణతో బాధ్యతతో ధైర్యంగా మంచి జీవనం కొనసాగించాలని అందుకు ఆంజనేయస్వామి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రజా సేవకుడు దెందులూరు గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ల అసోసియేషన్ జిల్లా నాయకులు ధరణికోట పోతురాజు అన్నారు. అభయాంజనేయ స్వామికి ప్రజలందరితోపాటు డ్రైవర్లందరూ ఆరోగ్యంగా క్షేమంగా డ్యూటీకి వెళ్లి రావాలని డ్రైవర్ల అందరూ తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆనందంగా ఉండాలని మద్యం వేగం లేకుండా తన కుటుంబ సభ్యులు తెలుసుకుంటూ జాగ్రత్తగా డ్రైవర్ అన్నలు విధులు నిర్వహించి బాధ్యతగా ఇళ్లకు వెళ్లాలని అందుకు ఆ అభయాంజనేయ స్వామి అందరినీ చల్లగా చూడాలని ప్రజా సేవకుడు ధరణికోట పోతురాజు అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించే కోరుకున్నారు

# మండూరు బ్యాంక్ అధ్యక్షుడు శివమణి గౌడ్‌కి ఘనసన్మానం







**దెందులూరు ఆగస్టు 20 నవభూమి:** బీసీ సంఘం నాయకుడిగా, క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అనుచరుడుగా పేరుపొందిన పెదవేగి మండలం వేగివాడ గ్రామానికి చెందిన గౌడ సంఘం దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులుగా ఉన్న కొనకళ్ల శివమణి గౌడ్ ను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అత్యంత కీలకమైన మండూరు సహకార సొసైటీ బ్యాంక్ అధ్యక్షులుగా నియమించ నేపథ్యంలో పలువురు ప్రముఖులు బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్ కు బొకే ను అందజేసి చేసి ఘన సన్మానం చేశారు. పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ సీతంపేట బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి శ్రీనివాస్, గంగన్నగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెన్నమనేని రాజా , సానిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు, గాలాయగూడెం సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, గ్రామ టిడిపి అధ్యక్షుడు పూజారి శ్రీనివాస్, తెలుగు యువత గ్రామ అధ్యక్షులు దోరేపల్లి రమేష్, చల్ల చింతలపూడి గ్రామ టిడిపి అధ్యక్షుడు వేమన రాము గౌడ్, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, చల్ల చింతలపూడి గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మిడి మోహనరావు, మోదుగుముడి రాంబాబు, మోదుగమూడి పండు, తాళ్ల గోకవరం గ్రామ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపూడి సురేష్ బాబు, మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, పెదవేగి సొసైటీ అధ్యక్షులు తాత సత్యనారాయణ, విజయ బ్యాంక్ అధ్యక్షులు బొప్పన సుధాకర్, మండల టిడిపి అధ్యక్షులు కన్నాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈదుపుగంటి అనిల్ కుమార్ తో పాటు పలువురు ప్రముఖులు బొకేనా అందజేసి కొనకళ్ల శివమణి గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌కు శ్రీకారం

- ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగింది
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి











**అనంతపురం, ఆగస్టు 20 నవభూమి బ్యూరో:** అనంతపురంలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం చుట్టారు. బుధవారం మంగళగిరిలో మయూరి టెక్ పార్కు నందు ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను, రాష్ట్ర వ్యాప్తంగా 5 రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, అనంతపురము జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్, తదితరులు పాల్గొన్నారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురములలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ స్పోక్ లను మంగళగిరి నుంచి వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కుటుంబానికో పారిశ్రామికవేత్త నినాదం సాకారంలో భాగంగా రాష్ట్రవ్యాప్త గ్రిడ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ స్టార్టప్ ఇన్నోవేషన్ స్పోక్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ఈ కేంద్రం నందు రియల్ ఎస్టేట్ చేసే వారు భూమి కొనుగోలు చేసే వారు పట్టాలు సక్రమంగా ఉన్నాయో లేదో అని పరిశీలించుకొనే విదంగా యాప్, బయో ఫర్టిలైజర్ వంటివి చేయడం, చిన్న పెద్ద బిజినెస్ చేయుటకు మానవ ఇంటరాక్షన్ లేకుండా ఎఐ అనుసంధానంతో ఒక ఏజెంట్ లా తయారు చేయడం తదితర స్టార్ట్ అప్ లను ఎలాంటి ఆర్థిక స్తోమత లేని వారు కూడా చేయడం ఎంతగానో స్ఫూర్తిదాయకంగా ఉందని, వినూత్నమైన కొత్త కొత్త ఆలోచన లు రాష్ట్రంలో ఉన్న యువతకు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తించి ఆంధ్రప్రదేశ్ ను ఇన్నోవేషన్ హబ్ గా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కలలు సాకారం చేయడానికి మొదలు అయిందని తెలిపారు. జిల్లాలో నాలెడ్జి పార్టనర్ గా సెంట్రల్ యూనివర్సిటీ జేఎన్టీయూ లు ఉన్నాయని, ఈ ఇన్నోవేషన్ హబ్ కు డైరెక్టర్ గా జిల్లా కలెక్టర్ తరపున జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఉన్నారని తెలిపారు. జిల్లాలో వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలు ఉన్నాయని, అనంతపురము, కర్నూలు ఉమ్మడి జిల్లాలలో ఉన్న విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ నందు వివిధ సంస్థలు, స్టార్టప్స్, పరిశ్రమల ప్రతినిధులు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి వారి నుండి వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి జి.రవిశంకర్ రెడ్డి, జె.ఎస్.డబ్ల్యు గ్రూప్ ప్రతినిధి ఎం.పసుపాలక్, రైమండ్ గ్రూప్ ప్రతినిధి నవీన్ శర్మ, భారత్ ఫోర్జ్ యోగేష్ ఇనాంధర్, అల్ట్రాటెక్ ప్రతినిధి గోపాల్ రెడ్డి, అర్జస్ స్టీల్స్ ప్రతినిధి నరేందర్, షిప్లాన్ డ్రగ్స్ ప్రతినిధి చౌదరి, ఫ్యాప్సి అసోషియేషన్ శేషాంజనేయులు, ఫ్యాప్సియా నాగరాజు, అటల్ ఇంకుబేషన్ డా.చంద్రమౌళి, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, ఆర్.అండ్.బి డిఈ రాజగోపాల్, ఏ బాల కాటమయ్య, పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు

# పల్లా శ్రీనివాసును కలిసిన టిడిపి నేత వైకుంఠం



**అనంతపురం ఆగస్టు 20 నవభూమి:** టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసును టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి బుధవారం విజయవాడ లో మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో కలిశారు. ఇటీవల అనంతపురం అర్బన్ లో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు స్పందించి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ను విజయవాడ టిడిపి కేంద్ర కార్యాలయానికి రమ్మని పిలుపునివ్వడంతో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి రెండు రోజుల నుంచి విజయవాడ లో ఉంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలుస్తున్నారు. అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అవినీతికి, భూకబ్జాలు చేస్తున్నారని ఆరోపణలు రావడంతో ఎమ్మెల్యేని కూడా టిడిపి కేంద్ర కార్యాలయానికి రమ్మని ఆదేశించడంతో ఎమ్మెల్యే కూడా విజయవాడకు వెళ్లినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాదును కలవమని అధిష్టానం ఆదేశాలు జారీ చేసినట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఎమ్మెల్యేకి ఫోన్లు ద్వారా వివరించినట్లు సమాచారం అందుతోంది. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ల మధ్య వర్గ విభేదాలు ఉన్నట్లు వారి వర్గీయులే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసుల ను కలిశారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ అనంతపురం అర్బన్ లో తనకు ఎటువంటి రాజకీయ వర్గ విభేదాలు లేవన్నారు. అనంతపురంనగరంలో రాజకీయాలు చాలా అధ్వానంగా తయారయ్యాయని తనకు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన బీఫామ్ ఇచ్చిన తాను పోటీలో ఉండనని స్పష్టం చేశారు. అనంతపురం అర్బన్ లో టిడిపి కార్యకర్తలకు తీవ్రంగా అన్యాయం జరుగుతోందన్నారు. గత పది సంవత్సరాల నుంచి తాను అనంతపురం అర్బన్ టిడిపి ఇన్చార్జిగా ఉన్నానని కార్యకర్తలకు న్యాయం చేయలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తనను నమ్ముకున్న కార్యకర్తలు ఎంతోమంది ఉన్నారని నిజమైన కార్యకర్తలకు ఎమ్మెల్యే న్యాయం చేయకుండా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం గతంలో చేశా ఇప్పుడు పని చేస్తా రేపు పనిచేస్తానని అన్నారు. తనకు పదవులు కొత్త కాదని 42 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తాను పార్టీకి ఒక శ్రామికుడిలా నిరంతరం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఏపీ వడ్డీ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మిని సన్మానించిన పలువురు జనసేన ఎమ్మెల్యేలు



**దెందులూరు ఆగస్టు 20 నవభూమి. :** జనసేన పార్టీ దెందులూరు నియోజకవర్గ ముఖ్య నాయకురాలు, జనసేన పార్టీ స్టేట్ కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి ఏపీ వడ్డీ కార్పొరేషన్ అభివృద్ధి చైర్పర్సన్ గా ప్రభుత్వ నియమించిన నేపథ్యంలో చైర్ పర్సన్ గా ఘంటసాల వెంకటలక్ష్మిని పలువురు జనసేన ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు, విజయవాడ జోనల్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, తదితర జిల్లా దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు బొకేను అందించి ఘంటసాల వెంకటలక్ష్మికి అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా ఘంటసాల వెంకటలక్ష్మి వెంకటలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జనసేన టిడిపి భాజపా కూటమి తనను వడ్డీ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియపరుస్తున్నానని కొల్లేరు లంక ప్రజల అభివృద్ధి సంక్షేమానికి చిత్తశుద్ధి తో పనిచేస్తానని ఘంటసాల వెంకటలక్ష్మి తెలిపారు.

# కొవ్వలి గ్రామంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం



**దెందులూరు ఆగస్టు 20 నవభూమి. :** రైతులు అవసరమైన ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులను మాత్రమే వాడాలని వ్యవసాయ సహాయ సంచాలకులు అనిల్ కుమారి అన్నారు. బుధవారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో పొలం తెలుస్తుంది కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు, విస్తరణ అధికారి వెంకట నాయుడు, ఉద్యానవన శాఖ అధికారి బి కరణ్ అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ల పై వివరించారు. కొవ్వలి రైతులు వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.


# అయ్యప్ప స్వామిని దర్శించుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని





**దెందులూరు, ఆగస్టు 20 నవభూమి :** "కేరళ రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి వారినీ బుధవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ దర్శించుకున్నారు..పంబ నుంచి సన్నిధానం వరకు ఘాట్ రోడ్లో నడకదారిన ప్రయాణించి, శ్రీ అయ్యప్ప స్వామి వారిని సాంప్రదాయ వస్త్ర ధారణలో అత్యంత భక్తిశ్రద్ధలతో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ దర్శించుకున్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు సీతంపేట మాజీ బ్యాంక్ అధ్యక్షులు పర్వతనేని రామకృష్ణ పలువు టిడిపి నాయకులు ఉన్నారు.

# మహిళా డైరీలకు ప్రభుత్వం చేయూత



**మాడుగుల ఆగస్టు 21 నవభూమి:** మండలం లోని ఆసక్తి కలిగిన మహిళా పాడి రైతులతో మహిళా డైరీ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు మాడుగుల ఏరియా పశు వైద్య సహాయక సంచాలకులు డాక్టర్. వి.చిట్టి నాయుడు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రూప్ లో కనీసం 11 మంది మహిళా పాడి రైతులు ఉండాలని అన్నారు. ఎంత మంది ఉన్న ఒక గ్రూప్ గా ఏర్పడి తమ గ్రామం లో పాలు సేకరించి తమకు నచ్చిన డైరీ కి పాలు సరఫరా చేసుకోవచ్చని ఆయన చెప్పారు. ఇందుకోసం మహిళా పాడి రైతులకు మహిళా డైరీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం 2 లక్షల విలువైన పరికరాలు అందిస్తామని ఆయన తెలిపారు.


నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ | గురువారం | 21 ఆగస్టు 2025

# అవసరమైన మేరకే పంటలకు ఎరువులను వాడాలి



**అనంతపురం, ఆగస్టు 20 నవభూమి:** అవసరమైన మేరకే పంటలకు ఎరువులను ఉపయోగించాలని, అధికంగా వాడరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, అక్కడ ఈపాస్ మిషన్ పనితీరుని, ఎరువుల పంపిణీ ఎలా జరుగుతోందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎరువులను పరిశీలించి ఏ రకమైన ఎరువులు ఇక్కడ అందుబాటులో ఉంచారు, తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా ఎక్కువ ఎందుకు తీసుకుంటున్నారు, ఏఏ పంటలను సాగు చేశారు అని అడిగారు. రైతులు మాట్లాడుతూ డీసీఎంఎస్ లో తక్కువ ధరకి సబ్సిడీతో ఎరువులను అందిస్తున్నారని, బయట ఎక్కువ ధర తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని, తగినంత మేరకే ఎరువులను పంటలకు వేయాలన్నారు. అవసరమైనంత మేరకే రైతులు ఎరువులను తీసుకెళ్లాలన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం కింద వ్యవసాయం చేస్తే ఎరువుల అవసరం ఉండదని తెలిపారు. ఈ సీజన్లో ప్రకృతి వ్యవసాయం సాగుపై దృష్టి పెట్టాలని, ప్రకృతి వ్యవసాయం సాగుని పలు దఫాలుగా మరింత ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ లో ఎంతమంది రైతుల యూరియా కావాలని అడిగారు, ఏ రకమైన ఎరువులను అందిస్తున్నారు, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు సబ్సిడీ ఎరువులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ఎడిఏ యల్లప్ప, డీసీఎంఎస్ సేల్స్ అధికారి విజయ్, ఏఓ శ్రావణ్ కుమార్, రైతులు, పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎం నాగులపల్లి గ్రామానికి నూతన రోడ్లు



**దెందులూరు ఆగస్టు 20 నవభూమి. :** గత వైసిపి ప్రభుత్వం గ్రామాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో తెలుగుదేశం జనసేన కూటమి ప్రభుత్వం అధికారులకు రాగానే గ్రామాలకు మహర్దశ పట్టుకుంది. ద్వారక తిరుమల మండలం ఎం నాగులపల్లి గ్రామానికి రహదారి లేక గ్రామస్తులు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గోపాలపురం శాసనసభ్యులు వెంకటరాజు శాసనసభ్యులుగా గెలుపొందగానే ఎం నాగులపల్లి ప్రజల సౌకర్యార్థం జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి పథకం నిధులు రూ 40 లక్షలతో జాతీయ రహదారి నుండి గ్రామంలోని నందమూరి సుబ్బారావు పొలం వరకు సిమెంట్ రోడ్డు నిర్మించారని ఎం నాగులపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుధీర్ తెలిపారు. ఇప్పటివరకు ఎవరు చేయని విధంగా టిడిపి కూటమి ప్రభుత్వం తమ గ్రామానికి నాణ్యత ప్రమాణాలతో మంచి సిమెంట్ రోడ్డు వేసినందుకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుదీర్ ను గోపాలపురం శాసనసభ్యులు వెంకటరాజును గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

# నిరుద్యోగులకు ఉపాధి కల్పించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

### రవ్వ ప్లాంట్ బంద్ నిర్వహించి గ్రామస్తుల ధర్నా



**ఉప్పలగుప్తం (నవభూమి):** ఎస్ యానం గ్రామంలో వేదాంత ఆయిల్ కంపెనీ గ్రామ ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా చేస్తున్న అలసత్వానికి నిరసనగా బుధవారం రవ్వ ప్లాంట్ బంద్ నిర్వహించి కార్మికులను ప్లాంట్లకు వెళ్ళనీయకుండా అడ్డుకొని తెల్లవారిజాము నాలుగు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు గతంలో అనేక సందర్భాలలో అధికారుల సమక్షంలో గ్రామ ప్రజలకు వేదాంత అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు హామీలు అమలు చేయకుండా వాటిని తుంగలో తొక్కి గ్రామస్తులను మోసం చేస్తుందని ఆరోపించారు గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను దిగుమతి చేసుకుంటున్నారని దీనివలన గ్రామంలో ఉపాధి లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా వేదాంత అధికారులు గ్రామస్తుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా ప్రభుత్వ అధికారుల సమక్షంలో చర్చల జరపాలని గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్లాంట్ పరిపాలన అధికారి సోమన్ దేవ్ ఆందోళన చేస్తున్న గ్రామస్తులు వద్దకు వచ్చి అమలాపురం ఆర్డీవో మాధవి మరియు శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు తో చరవాణి లో మాట్లాడారు ఈనెల 28వ తేదీన వేదాంత ఉన్నత స్థాయి అధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారుల సమక్షంలో చర్చలు జరిపి ఎస్ యానం గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో అయితా బత్తుల రాజశేఖర్ రేవు తిరుపతిరావు దంగేటి చిట్టిబాబు పులి శెట్టి దొరబాబు లంకే భీమరాజు పలచోళ్ళ పద్మనాభం కాండ్రేగుల ఏడుకొండలు ఉండ్రు సామ్యూల్ రేవు రాజేష్ ఉడుము కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# చించినాడ బ్రిడ్జిపై మరో 3 రోజులు రాకపోకలు బంద్

### కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. ఆగస్టు20. (నవభూమి ప్రతి నిధి):** అంబేద్కర్ కోనసీమ జిల్లా చించినాడ వంతెన 216 జాతీయ రహదారి మరమ్మతు పనుల నిమిత్తం మరో మూడు రోజులపాటు వంతెన పై పూర్తిగా రాకపోకలను నిలుపుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. చించినాడ వంతెన వద్ద మరమ్మతు పనులు బేరింగ్ రీప్లేస్మెంట్ పనుల కోసం ట్రాఫిక్ నియంత్రణ కొరకు ఈనెల 21వ తేదీ 22వ తేదీ 23 వ తేదీ వరుసగా మూడు రోజులు ఉదయం 10:00 నుండి రాత్రి 08:00 వరకు వాహనాల రాకపోకలు నిలిపి వేయ నున్నట్టు కలెక్టర్ తెలిపారు. కావున చించినాడ 216 జాతీయ రహదారి వెంబడి పర్య టించే వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పూర్తిగా సహకరిస్తూ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారి గమ్యస్థా నాలకు చేరుకోవాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# వ్యభిచార గృహాలపై దాడి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలో ఇళ్లను అద్దెకి తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తున్న రెండు గృహాలపై పట్టణ సీఐ ఆర్.రాంబాబు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. పట్టణ పరిధిలోని వివేకానంద కాలనీ, ప్యాడిసన్ పేటలో అద్దెకి తీసుకున్న ఇళ్లల్లో యువతులను రప్పించి వ్యభిచారం చేస్తున్నారని సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో నలుగురు యువతులను ఒక విటుడిని ఇద్దరు నిర్వాహకులను అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై విజయ్ కుమార్, మహిళా ఎస్సై చంద్రావతి, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, కానిస్టేబుల్స్ మనోజ్, పోతురాజు, కాటమరాజు, మహిళా కానిస్టేబుల్ రవి కుమారి పాల్గొన్నారు.



# న్యాయానికి న్యాయం చేసిన జస్టిస్‌కి న్యాయం కావాలి

◆ గ్రామం నుండి గౌరవ శిఖరం వరకు ◆ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కొత్త అధ్యాయం! ◆ ప్రేరణాత్మక ప్రయాణం!
◆ బి.పురుషోత్తమరెడ్డి..బి.సుదర్శన్ రెడ్డిల ◆ స్నేహం అనిర్వచనీయం!

మేసా దేవిడ్, రీజినల్ కో ఆర్డినేటర్

**ఆదోని,ఆగస్టు20(నవభూమి ప్రతినిధి)::** జస్టిస్ అండ్ సర్వీస్ ఆయనకు రెండు కళ్లు. జస్టిస్ అండ్ సర్వీస్ : ది లెగసీ ఆఫ్ బి.సుదర్శన్ రెడ్డి! జస్టిస్ ఇన్ థాట్..సర్వీస్ ఇన్ యాక్షన్..రిమంబరింగ్ జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి!! జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి వారసత్వం చాలా మందికి ప్రేరణ. న్యాయం, సేవలతో గుర్తుండిపోతూ, ప్రజాసేవకు అంకితమవుతూ, న్యాయం ద్వారా సమాజానికి సేవ చేస్తూ, న్యాయం, సేవలతో మూర్తీభవించిన రూపం జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి! ఇప్పుడెందుకు ఆయన ప్రస్తావన? నవభూమి ప్రతినిధి మేసా దేవిడ్ అందిస్తున్న వార్త కథనంలో తెలుసుకోండి. ఇప్పుడెందుకు ఆయన ప్రస్తావనంటే దేశమంతటా అందరి కళ్లు ఆయన మీద! కారణం భారతదేశం ఉప రాష్ట్రపతి ఎన్నికకు వేదిక సిద్ధమయింది. ఈ తడవ ఉప రాష్ట్రపతి ఎన్నిక దేశమంతా ఉత్కంఠ రేపుతోంది. పార్లమెంటులోని రెండుసభల సభ్యులు ఓటు వేయనున్న ఈ ఎన్నికల్లో బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా తమిళనాడుకు చెందిన బీజేపీ నేత, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధకృష్ణన్‌ను ఎంపిక చేసి ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ వేయించారు. ఆయన ఎన్నిక ఏకగ్రీవం అనుకుంటుండగా ఇండియా కూటమి ఎన్డీఏకు షాక్ ఇచ్చింది. ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడంతో రెండు కూటమిల మధ్య ఆసక్తికర పోటీ నెలకొంది. అందరిలో ఉత్కంఠ ఊపుతోంది. ఎన్డీఏ..ఇండియా కూటమిల బలబలాలు బేరీజు వేసుకుంటే బీజేపీ అభ్యర్థి విజయం అనివార్యం కావచ్చు. ప్రతిపక్షం పోటీ కేవలం ప్రతీకాత్మక కావచ్చు. ఐతే ప్రజలకుబలమయిన సందేశం ఇవ్వడం కోసం పోటీలో బలమయిన వ్యక్తిగా జస్టిస్‌బి.సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసి పోటీ పడుతుండటం ఆసక్తిని కలిగిస్తోంది. సంఖ్యాబలం మేరకు ఎన్డీఏ అభ్యర్థికి దాదాపు 100 - 120 ఓట్లు ఎక్కువ పొందే అవకాశం ఉన్నా... బీజేపీ అభ్యర్థి గెలుపు దాదాపు ఖాయంగా కనిపిస్తున్నా ఈ ఉప రాష్ట్రపతి ఎన్నికలు రాజకీయ దిశను సూచించే పరీక్షగా మారాయి. ఎన్డీఏ కూటమి బలం ముందు ఇండియా కూటమి బలం బలహీనంగా ఉన్నా ప్రతిపక్షం ఉత్సాహం.. అధికార కూటమి బలం ఈ రెండిరటి మధ్య ఫలితం ముందే రాసినట్టుగా స్పష్టంగా కనిపిస్తున్నా.. సంఖ్యా సమీకరణలు ఏవయినా..ఏమయినా ఇండియా కూటమి ఎంపిక చేసిన జస్టిస్ బి.సుదర్శన రెడ్డికి ఇప్పుడు న్యాయం కావాలి. ఆయన స్మృతి ఎప్పటికీ అందరిలో నిలిచిపోయేలా న్యాయం జరగాలి. అటు ఎన్డీఏ అభ్యర్థి, ఇటు ఇండియా అభ్యర్థి ఇద్దరూ సౌత్ ఇండియాకు చెందిన వారు కావడం గమనార్హం. ఒకరు తమిళనాడుకు చెందిన వారు మరొకరు తెలంగాణకు చెందిన వారు!! ఇప్పుడు వీరిద్దరి ఎంపికతో ప్రాంతీయవాదం తలెత్తింది. ఇద్దరి అభ్యర్థుల్లో జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి మచ్చ లేని వ్యక్తి. పైగా ఇంతవరకు ఏ రాజకీయ పార్టీకి చెందిన వాడు కాకపోవడం గమనార్హం. పైగా ఇండియా కూటమి అభ్యర్థి తెలంగాణ వ్యక్తి కావడంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాస్త ఆలోచించాలి. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి గనుక పట్టం కడితే తెలంగాణలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారంతా బీజేపీకి జై కొడతారు. బీజేపీ తెలంగాణలో మరింత బలపడటానికి ఊతమిస్తుంది



కూడా! అదే తమిళనాడుకు చెందిన అభ్యర్థిని ఎంపిక చేసినా అక్కడ బీజేపీకి ఒరిగేదేమి లేదు. పైగా సుప్రీంకోర్టు నుంచి ప్రజాసేవ వరకు, రాజ్యాంగ రక్షకుడిగా పేరొంది న్యాయానికే న్యాయంచేసిన వ్యక్తి గనుక ఆయనకే ఉప రాష్ట్రపతి దక్కేలా మోదీ తమ పార్టీ అభ్యర్థిని పోటీ నుండి తప్పించాలి. అప్పుడు మోదీకి కూడా మరింత గౌరవం దక్కుతుంది. నంద్యాల నుండి ప్రధాన మంత్రి అభ్యర్థిగా పి.వి.నరసింహరావును కాంగ్రెస్ నిలబెట్టినప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం అధినేతదివంగత నాయకులు ఎన్టీరామరావు ఆయనకు పోటీగా ఎవరిని బరిలో నిలపలేదు. కారణం కాంగ్రెస్ అభ్యర్థి తెలుగువాడు కావడం. ప్రధాన మంత్రిగా తెలుగు రాష్ట్రంలోనే పోటీ చేస్తుండటంతో సంతోషించి ఆలోచించి ఆయనకు పోటీగా తెదేపా నుండి ఎవరిని బరిలోకి దింపకుండా ఎంతో గౌరవాన్ని ఎన్టీఆర్ మూటగట్టుకున్నాడు. అదే రీతిలో రాజకీయాలకు అతీతంగా న్యాయవ్యవస్థకు వన్నె తెచ్చిన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఆలోచించి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి న్యాయం చేయాలి. ఇక తెలుగువాడు కావడంతో పార్టీలకు అతీతంగా కేసీఆర్, చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్ రెడ్డిలు కూడా ఆలోచించాలి. మరి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి న్యాయం చేస్తారా? న్యాయానికి నాంది..సేవకు ప్రతిరూపం ఆయన. కోర్టు గది నుండి ప్రజల హృదయాల దాకా సమాజానికి వెలుగునిచ్చిన న్యాయదీపం జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి. ఆయన తెలుగువాడు కావడం గమనార్హం. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలోని ఆకుల మైలారంనుంచి జాతీయ స్థాయికి ఎదిగిన వ్యక్తి ..రాజ్యాంగ నిబద్ధతకు ప్రసిద్ధి! భారత న్యాయవ్యవస్థలో ప్రముఖ స్థానం సంపాదించిన న్యాయమూర్తులలో ఒకరు బి.సుదర్శన్ రెడ్డి. 1946 జూల్కై8న జన్మించి గ్రామీణ వాతావరణంలో పెరిగిన ఆయన హైదరాబాదులో విద్యను అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 1971లో ఎల్.ఎల్.బి. డిగ్రీ సంపాదించి, అదే సంవత్సరం ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్‌గా నమోదు అయ్యారు. న్యాయవాదిగా ప్రారంభించి, ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో లీగల్ అడ్వయిజర్‌గా సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో గవర్నమెంటు



ప్లీడర్‌గా పనిచేశారు. ఆయన వృత్తిపరమైన నిబద్ధత కారణంగా 1995లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. 2005లో గౌహతి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, 2007లో భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నత పదవులును అధిరోహించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి తీర్పులు ముఖ్యంగా రాజ్యాంగ పరిరక్షణ, గిరిజన హక్కులు, మానవ హక్కులు, సామాజిక న్యాయం అంశాల్లో విశేష ప్రాధాన్యాన్ని పొందాయి. "సల్వా జుడుం" కేసు తీర్పు ఆయన న్యాయవిజ్ఞానానికి, బలహీనవర్గాల పట్ల ఉన్న కట్టుబాటుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. 2011 జూల్కై 7న పదవీ విరమణ అనంతరం 2013లో గోవా రాష్ట్రంలో తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. అంతేకాక, పర్యావరణ పరిరక్షణ, ప్రజాసమస్యల పరిష్కారానికి సంబంధించిన అనేక కమిటీల్లో సేవలనందించారు. మరి అటువంటి వ్యక్తికి సంఖ్యాపరంగా బలంలేకపోయినా సంకల్పబలంతో పార్టీలకు అతీతంగా అందరూ ఏకతాటిపైకి వచ్చి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి పదవికి ఎంపికి చేస్తే ఆయనకు న్యాయం చేసినట్టే! కాని ప్రస్తుత స్వార్ధపూరితమయిన రాజకీయాల్లో అలా ఆశించడం అత్యాశవుతుందేమో! అయితే ఇదిలా ఉండగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి గురించి ఎంత చెప్పిన తక్కువే అంటారు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయవాది అయిన బి.పురుషోత్తమ రెడ్డి. వారిద్దరి స్నేహం గురించి రాయాలంటే అక్షరాలు సరిపోవు. పేజీలు చాలవు. వారిద్దరి మధ్య ఉన్న స్నేహం విలువ ఎంతంటే ఇద్దరూ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినవారు కావడంతో ఒకరోజు బి.పురుషోత్తమ రెడ్డి తన స్వగ్రామమైన కలువేవకుంటలో ఒక సామాజిక కార్యక్రమం పేరిట బీదలకు వస్త్ర పంపిణీ చేస్తున్నారు. స్నేహితుడికి ఇచ్చిన మాట మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదాలో ఉన్నా వచ్చి పాల్గని బి.పురుషోత్తమ రెడ్డితో కలిసి బీదలను పలకరిస్తూ వారికి వస్త్రాలను బహుకరించారు జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి. మరో సంఘటన కూడా గుర్తు చేసుకోవాలి. ఒకరోజు సుప్రీంకోర్టు న్యాయవాదిగా ఉన్న బి.పురుషోత్తమ రెడ్డి తన క్లయింట్ కేసు ఒకటి వాదించాల్సి ఉంది. అయితే కాకతాళీయకంగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఉన్న బెంచి మీదకు తన కేసు రావడగంతో బి.పురుషోత్తమ రెడ్డి ఎంతో లోతుగా ఆలోచించి తన కేసును వాదించకుండా తప్పుకున్నారు. కారణం తమ ఇద్దరి మధ్య స్నేహం ప్రపంచానికి తెలుసు కనుక! తమ స్నేహానికి ప్రమాదంగా మారకూడదు గనుక. ఏది ఏమయినా న్యాయవ్యవస్థలో గొప్ప వ్యక్తికి రాణించిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి జస్టిస్ జరిగేనా? కాలమే సమాధానం చెప్పాలి ఏదయినా అద్భుతం జరిగితే తప్ప!!

# షెడ్యూల్ కులాల సహకార సంఘాలకు నూతన జవసత్వాలు

**అమలాపురం . ఆగస్టు20. (నవభూమి ప్రతినిధి):** షెడ్యూల్డ్ కులాల సహకార సంఘాలకు నూతన జనసత్వాలు తీసుకుని వచ్చేందుకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని రాష్ట్ర మాల సంక్షేమ సహకార సంఘం అధ్యక్షులు పెదపూడి విజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఉదయం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంఘ ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు స్వీకరించారు అనంతరం అంబాజీపేట గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తదుపరి పంచాయతీరాజ్ అతిథి గృహం నందు పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్ట బోవు భవిష్య కార్యాచరణ ప్రణాళికలను గూర్చి విశదీ కరించారు గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైందని నూతన జవసత్వాలను తీసుకొ చ్చే దిశగా కూటమి ప్రభు త్వం దళితుల డిమాండ్కు అనుగుణంగా కార్పొరేషన్ ద్వారా తొలి విడతలోనే రూ 340 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు తద్వారా ఎస్సీ యువత లో ఆర్థిక అక్షరాస్యత ఆర్థిక సపోర్టు కు చర్యలు తీసు కుంటూ స్వర్ణాంధ్ర 2047 నాటికి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే సంకల్పానికి నిదర్శనంగా మాల యువతను వ్యాపారవేత్త పారిశ్రామికవేత్తగాను ప్రోత్స హించేందుకు బలమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా లాభదాయకమైన వ్యాపార వేత్తగా ఎదిగేందుకు సెంటర్ ను ఏర్పాటు చేసి అన్ని విధాలా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన వారికి రాయితీతో కూడిన రుణాలు మంజూరు చేస్తూ ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ విభాగం ద్వారా స్థానికంగా సిరిపల్లిలో 30 మంది మహి ళలకు స్వయం ఉపాధిని కల్పించే దిశగా టైలరింగ్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా 330 మందికి టైలరింగ్ లో శిక్షణ మరియు17 ట్రేడులలో 2వేల మందికి మూడు కోట్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వ్యాపార పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు ఎస్సీల ఆర్థిక



అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. చిన్న చిన్న వ్యాపారాలు దగ్గర నుండి పెద్ద వ్యాపారవేత్తలుగా స్వయం ఉపాధి దిశగా కార్యా చరణ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు ప్రజా ప్రతినిధులు ఆకాంక్ష లకు అనుగుణంగా రాబో యే రోజులలో రుణాల పరిధిని పెంచుతూ సబ్సి డీలతో యూనిట్ల మంజూ రుకు కృషిచేస్తామన్నారు. మాలల అవసరాలు ,ఆకాంక్షలు తెలుసుకొని వారి ఆర్థిక ప్రగతికి కార్యాచరణ రూపొందిస్తా మన్నారు. కార్పొరేషన్ ఆర్థిక సహాయ కార్యక్రమాలను పునరుద్ధరిస్తామని వెల్లడించారు ఎస్సీల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా వారిపై జరుగుతున్న దాడుల పట్ల వెంటనే స్పందిస్తూ బలమైన ప్రతిస్పందన కల్పించి ప్రభుత్వం నిబద్ధతను చాటుకుంటుంద న్నారు యువతకు శిక్షణ ద్వారా అర్హత సర్టిఫికెట్లు పొంది రాయితీలతో కూడిన యూనిట్ల స్థాపనకు ముందుకు రావా లన్నారు ఎస్సీల కు ఆర్థిక సపోర్టును అందించి బలమైన పునాదిని వేసేందుకు వ్యాపార పరిజ్ఞానాన్ని అందిస్తున్నా మన్నారు. ఈ యొక్క అవ కాశాలను సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉన్నతంగా జీవించేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చెల్లి అశోక కుమార్ , మద్దా మని కొల్లా బత్తుల అప్పా రావు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి తదితరు లుపాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సన్నాహాలు

### జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం పరిశీలించి ఏర్పాట్లు



**అనంతపురం ఆగస్టు 20 నవభూమి:** ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించేందుకు స్థానిక జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) బుధవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ సందర్శించారు. అనంతరం డి.టి.సి, పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్ లు, కిచెన్, జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ .సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం, శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్ ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే గ్రౌండ్ పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్, డ్రిల్ ఏరియా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మౌలిక వసతుల ఏర్పాటుకి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట డి.టి.సి డి.ఎస్.పి డి.టి.సి సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, తదితరులు ఉన్నారు.

# దోమల నియంత్రణకు చర్యలు తీసుకుందాం

◆ ప్రపంచ దోమల దినోత్సవ సభలో ఇంచార్జ్ జిల్లా వైద్య
◆ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి

**అనంతపురం, ఆగస్టు 20 నవభూమి** అనంతపురం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము నందు జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం పై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దోమ కాటు ద్వారా పరాన జీవులు మానవులకు మలేరియా వ్యాధిని వ్యాపింప చేస్తాయి అని ప్రపంచానికి తెలియజేసిన సర్ రోనాల్డ్ రాస్ గురించి స్మరించుకున్నారు. రాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సర్ రోనాల్డ్ రాస్ మే 13, 1857 వ సంవత్సరంలో మన భారతదేశంలో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అల్మోరా నందు జన్మించారు. ఆయన తండ్రి క్యాంబెల్ రాస్ బ్రిటిష్ ఆర్మీలో జనరల్ గా పనిచేసేవారు. ప్రాథమిక, మాధ్యమిక విద్య భారత్ లోనే జరిగినది. తండ్రి వైద్య విద్యను అభ్యసించుట కొరకు లండనుకు పంపించడం జరిగినది. వైద్య విద్య అనంతరం భారతదేశంలోని అనేక ప్రాంతాలలో దాదాపు వైద్యశాస్త్రంలో



25 సంవత్సరాలు పనిచేశారు. సికింద్రాబాద్ లోని మిలిటరీ పాఠశాల యందు పనిచేసే సమయంలో ఆడ అనాఫిలస్ ఆడ దోమ కాటు ద్వారా వాటిలోని పరాన జీవుల వల్ల మలేరియా వ్యాధి మానవులలో ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందని ఆయన కనుగొన్నారు. అందుకు గుర్తుగా ఆగస్టు 20వ తేదీన ప్రతి సంవత్సరం ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకొనుచున్నాము. ఈ ఆవిష్కరణకు గాను సర్ రోనాల్డ్ రాసుకు 1902 వ సంవత్సరంలో వైద్యశాస్త్రంలో మొట్టమొదటిసారిగా నోబెల్ బహుమతి పొందారు. ఆయన కృషి వలన మలేరియాకు చికిత్స కనుగొని మరణాలను గణనీయంగా తగ్గించ గలుగుతున్నామని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ నందు దోమల ఉధృతి పెరిగి మలేరియా డెంగీ చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అందరూ దోమల పుట్టుక, పెరుగుదల వాటి వల్ల వచ్చే జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారు వ్యాధులకు గురి కాకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు, ఇంచార్జ్ డెమో త్యాగరాజు, డాక్టర్ సురేంద్ర రెడ్డి, హెచ్ఈఈఓ నాగరాజు, డిప్యూటీ హెచ్ఈవో గంగాధర్, మలేరియా కార్యాలయం విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారులు మద్దయ్య, అబ్దుల్ మునాఫ్, రమేష్, సూపర్వైజర్లు నూరు భాష, శ్రీధర్ మూర్తి, రమేష్, రాఘవేంద్రారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ గురువారం 21 । ఆగస్టు । 2025

# డ్రగ్స్ ముప్పు నుంచి యువతను కాపాడుదాం



**బాపట్ల – నవభూమి :** జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ, నివారణ చర్యలపై సమన్వయం కోసం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి మత్తు పదార్థాల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల ముప్పు నుంచి యువతను రక్షించడం అందరి ప్రధాన బాధ్యతగా భావించాలన్నారు. ప్రతి శాఖ ఒకే దిశలో కృషి చేస్తేనే ఫలితం వస్తుందని, పోలీసు, ఎక్సైజ్ శాఖలతో పాటు హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయతీ రాజ్, సోషల్ వెల్ఫేర్ వంటి విభాగాలు కూడా చురుకుగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, స్కూల్–కాలేజీల్లో జాగృతి సదస్సులు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టడంలో సామాజిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని ఆయన పిలుపునిచ్చారు. గుంటూరు ఇంటెలిజెన్స్ బ్యూరో అదనపు ఎస్పీ బి. ఫణిరాజు శర్మ మాట్లాడుతూ%% డ్రగ్స్ వ్యాప్తి యువత జీవితాలను నాశనం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రైన్లు, బస్ స్టాండ్లు, పట్టణ శివారు ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, గంజాయి తరలింపు, సరఫరాపై కఠిన నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే వలసలపై కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గ్లోరియ, చంద్రశేఖర్, రామలక్ష్మి, మేజిస్ట్రీరియల్ సూపరింటెండెంట్ మల్లికార్జునరావు, క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్, బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, ఇతర అధికారులు ఎస్జీవోలు పాల్గొన్నారు.

## రైతులు యూరియా కొరకు ఆందోళన చెందవద్దు

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**అనంతపురం ఆగస్టు, 20 నవభూమి బ్యూరో:** జిల్లాలో రైతులు యూరియా కొరకు ఆందోళన చందవద్దని, రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో యూరియా వ్యవసాయేతర అవసరాలకు వాడకుండా తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు సాగు చేసుకునే పంటలకు అవసరమైన యూరియా లభ్యత గురించి సమీక్షిస్తూ జిల్లాలో ఈరోజు వరకు 4700 టన్నుల యూరియా ఉందని అందువలన రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. యూరియాను వ్యవసాయ సంబంధిత అవసరాలకు కాకుండా ఇతర పారిశ్రామిక అవసరాలకు మళ్లించినా, ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో శాఖ జెడి సుబ్బారావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీ కృష్ణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారి ఉదయ్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి, మహేష్, లేబర్ శాఖ కమిషనర్ సూర్యనారాయణ, డి ఎ హెచ్ ఓ డాక్టర్ ఎన్ శుభదాసు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## శక్తి యాప్,సైబర్ నేరాలు,రోడ్డు భద్రత,మహిళా చట్టాలు,డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన





**బాపట్ల – నవభూమి :** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు బుధవారం జిల్లా వ్యాప్తంగా తమ పరిధిలోని పాఠశాలలు/కళాశాలల్లో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.శక్తి యాప్ వలన ఉపయోగాలు,సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు, మహిళా సంబంధిత చట్టాలు,డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల అభ్యున్నతికి, ఉన్నతమైన లక్ష్యాలను సాధించడానికి తగిన మెళకువలను సూచించారు.ఈ అవగాహన కార్యక్రమాల్లో పోలీస్ అధికారులు ప్రధానంగా శక్తి యాప్ గురించి విద్యార్థులకు వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణం పోలీస్ సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. యాప్‌లో ఎస్ ఓ ఎస్ బటన్‌ను నొక్కితే స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం వెళ్లడంతో దగ్గరలో ఉన్న పోలీసులు సహాయం అందిస్తారని తెలిపారు.ప్రస్తుత కాలంలో యువత సోషల్ మీడియా,మొబైల్ యాప్స్,ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలను విస్తృతంగా వినియోగిస్తున్నారని, ఈ నేపథ్యంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయనే విషయాన్ని విద్యార్థులకు తెలియజేశారు.అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం,పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఎలాంటి సైబర్ వేధింపులు ఎదురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు,లేదా 1930 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.మహిళలు/బాలికలపై జరిగే వేధింపులు,లైంగిక దాడుల నుండి ప్రస్తుత చట్టాలు ఏవిధంగా రక్షణ కల్పిస్తాయో వివరించారు.డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై ప్రత్యేకంగా చర్చించారు.డ్రగ్స్ కారణంగా విద్యార్థుల ఆరోగ్యం,మానసిక స్థితి,విద్యా భవిష్యత్తు అన్నీ నాశనం అవుతాయని హెచ్చరించారు.





# ది లీడర్:వైకుంఠం ప్రభాకర చౌదరి

- సంచలనాలకు మారుపేరు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం
- 42 ఏళ్ళ రాజకీయ అనుభవం కలిగిన అపర చాణిక్యుడు
- మున్సిపల్ ఛైర్మన్ నుంచి ఎమ్మెల్యేగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవులు
- అవే సంస్థ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు







**అనంత పురం ఆగస్టు 19 నవభూమి బ్యూరో:** ఒక నాయకుని జీవిత చరిత్ర గురించి తెలుసుకుంటే 42 ఏళ్ల రాజకీయ అనుభవం. రాజకీయాల్లో అపర చాణుక్యుడిగా పేరుగాంచిన వ్యక్తి. 42 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొన్న వ్యక్తి . విద్యార్థి దశ నుంచే రాజకీయాలు చేస్తూ తెలుగుదేశం పార్టీలో 1995 నుంచి 2000 సంవత్సరం వరకు తెలుగుదేశం పార్టీలో మున్సిపల్ చైర్మన్గా పనిచేశారు. 2000 సంవత్సరం నుంచి 2014 వరకు ఆయనకు ఎటువంటి పదవులు లేకపోయినా మొక్కవోని ధైర్యంతో అధైర్య పడకుండా 14 సంవత్సరాలు రాజకీయాలు చేస్తూ ఒక్క ఆశయంతో ఎమ్మెల్యేగా అయ్యి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2014లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ప్రత్యర్థి గుర్నాథ్ రెడ్డిపై వైకుంఠం ప్రభాకర్ చౌదరి విజయం సాధించారు. 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా పనిచేసి నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు టిడిపి శ్రేణులు చర్చించుకుంటున్నారు. 2019లో రాష్ట్రంలో ఫ్యాన్ గాలి వీచడంతో వైకుంఠం ప్రభాకర్ చౌదరి అనంత వెంకట్రాం రెడ్డి పై ఓడిపోయారు. 2024 లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు కొత్త వ్యక్తులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నప్పుడు మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కాకుండా రాప్తాడు మండలం బండమీద పల్లి గ్రామానికి చెందిన దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు ఎమ్మెల్యే టికెట్ను అధిష్టానం ఖరారు చేసింది. అప్పట్లో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి నీ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇద్దరు వ్యక్తులను పిలిపించి వారి మధ్య ఉన్న విభేదాలను పక్కన పెట్టి పార్టీకి పనిచేయాలని చెప్పడంతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి కూటమి అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ విజయానికి ఆయన కృషి చేసినట్లు తెలుస్తోంది. దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ 2024 సాధారణ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి అనంత వెంకట్రాంరెడ్డి పై విజయం సాధించారు. ఆ తర్వాత వైకుంఠం ప్రభాకర్ చౌదరి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఉన్నారు. అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నారు. 2019 నుంచి 2024 వరకు కర్నూలు, నంద్యాల జిల్లాలలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేసినట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో కర్నూలు జిల్లాలో ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో రెండు సీట్లలో వైసిపి పార్టీ వారు విజయం సాధిస్తే 12 నియోజకవర్గాల్లో కూటమి పార్టీకి చెందిన అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. కర్నూలు ఎంపీ, నంద్యాల ఎంపీ సీట్లు కూడా కూటమి పార్టీకి చెందిన వారే విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి కర్నూలు జిల్లా ఇన్చార్జిగా ఉండడం వల్ల ఆయన కృషి వల్ల కర్నూలు ఉమ్మడి జిల్లాలో 12 ఎమ్మెల్యే సీట్లు గెలవడంలో ఆయన పాత్ర ఎంతో ఉన్నట్లు పార్టీ వర్గాలు ద్వారా తెలుస్తోంది. కర్నూలు ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల విజయంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి దోహద పడినట్లు తెలుస్తోంది. వైకుంఠం ప్రభాకర్ చౌదరి విద్యార్థి దశ నుండి రాజకీయాలు చేస్తూ రాజకీయ అపర చాణిక్యుడుగా పేరుగాంచాడు. రాజకీయ దురంధరుడుగా పేరుగాంచి ప్రజల మన్ననలు పొందుతున్నారు. వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆరుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. 2004 సంవత్సరంలో సాధారణ ఎన్నికల్లో ప్రభాకర్ చౌదరికి ఎమ్మెల్యే టికెట్ లభించకపోవడంతో 2004లో ఆయన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి 25 వేల ఓట్లు సాధించినట్లు తెలుస్తోంది. ఎంతోమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి వారికి సహాయ సహకారాలు అందించినట్లు తెలుస్తోంది. పేద విద్యార్థులు చదువుకోలేక ఇబ్బందులు పడుతున్న వారిని గమనించి వారికి ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిసింది. తల్లిదండ్రులు కుమార్తెలకు పెళ్లిళ్లు చేయలేక ఉన్న సమయంలో తల్లిదండ్రులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి నీ కలిసినప్పుడు ఆయన లేదనలేక ఎంతోమందికి ఆర్థిక సహాయం చేసినట్లు సమాచారం అందుతోంది. ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు, తమ కార్యకర్తలకు అండగా నిలిచినట్లు పలువురు చర్చించుకుంటున్నారు.అవే సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు వైకుంఠం ప్రభాకర్ చౌదరి గత 20 ఏళ్ల కిందట అవే సంస్థను ఏర్పాటుచేసి అనంతపురం జిల్లాలో పలుచోట్ల మెడికల్ క్యాంపులు వికలాంగులకు ట్రై సైకిళ్ళు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఫ్యాక్షన్ ను రూపుమాపడానికి వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. అవే సంస్థ ద్వారా నీతి నిజాయితీ కలిగిన అధికారులను గుర్తించి వారికి అవార్డులు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది.

# బాపట్ల సూర్యలంక బీచ్‌లో బీచ్ ఫెస్టివల్

- సెప్టెంబర్ 27న సీఎం చంద్రబాబు నాయుడు రాక
- రూ.97 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**బాపట్ల – నవభూమి :** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్‌కు వేదిక కానుంది. ఈ ఏర్పాట్లపై బుధవారం కలెక్టర్ జె. వెంకట మురళీ సమీక్ష నిర్వహించారు. పర్యాటక, సాంస్కృతిక, వినోద అంశాలను జోడించి జిల్లా ప్రత్యేకతను చాటేలా ఈ వేడుకలు ఉండాలని ఆయన సూచించారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, బీచ్ క్రీడలు, సంగీత నృత్య వినోదం, ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు సందర్శకులను అలరించనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూర్యలంక బీచ్‌కు రానున్నారు. అదే రోజు రూ.97 కోట్లతో చేపట్టనున్న సూర్యలంక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సూర్యలంక జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటంలో నిలిచిపోతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సమీక్షా సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ లక్ష్మీ ప్రసన్న, ఇన్‌ఛార్జ్ జెసి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియ, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీనివాసరావు, ఏవో మల్లికార్జున,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి మిగతా అధికారులు పాల్గొన్నారు.

## నాకు,నా భర్తకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించి..న్యాయం చేయండి

అఖిల్,భవ్య దంపతులు



**నెల్లూరు,ఆగస్టు 20, (నవభూమి):** నెల్లూరు జిల్లా, కందుకూరులో నివాసము ఉంటూ.. గత ఆరు సంవత్సరాల నుంచి ప్రేమించుకొని.. జూలై 23వ తేదీన హైదరాబాద్ లోని ఆర్య సమాజ్ లో పెళ్లి చేసుకున్నామని,అయితే భవ్య తల్లిదండ్రుల వల్ల తనకు,తన భర్తకు ప్రాణహాని ఉందని.. ఉన్నతధికారులు స్పందించి.. తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని.. నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో అఖిల్,భవ్య దంపతులు విలేకరుల ముందు వేడుకున్నారు.నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్లో పాసం అఖిల్,కలిట్టి భవ్య దంపతులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భావ్య కనబడటం లేదని కందుకూరు పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేస్ భావ్య తల్లిదండ్రులు కేసు నమోదు చేశారని,ఆమె రోజు తమ తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడడం జరుగుతుందని తెలిపారు.తన భర్త అయినా అఖిల్ తో కలిసి తాను జూలై 7వ తేదీన హైదరాబాదులోని ఆర్య సమాజ్ లో వివాహం చేసుకున్నామన్నారు.గత పది రోజుల నుంచి భావ్య కుటుంబ సభ్యులందరూ.. తనకు వాట్సప్ కాల్ చేసి.. తల్లిదండ్రుల వద్దకు తనను రమ్మని.. బెదిరిస్తూ... రాకుంటే.. తన భర్తని చంపేస్తామని బెదిరిస్తున్నారన్నారు.ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకొనివెళ్ళిన.. ఇప్పటివరకు తమకు న్యాయం జరగలేదన్నారు. ఇంకనైనా ఉన్నతధికారులు స్పందించి.. తనకు,తన భర్తకు రక్షణ కల్పించి... న్యాయం చేయాలని కోరారు.

### అర్హతగల వికలాంగుల పింఛన్

# తొలగించడం అన్యాయం

- దివ్యాంగుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన ఎంపీడీవోని సస్పెండ్ చేయాలి



**కోసిగి.ఆగస్టు20 (నవభూమి):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగి గతంలో పింఛను పొందుతున్న వికలాంగులకి రీ వెరిఫికేషన్ పేరుతో పింఛన్ తొలగించడం అన్యాయమని కోసిగి మండలం సిపిఐ మండల కార్యదర్శి గోపాల్, ఎంఆర్పిఎస్ నాయకులు దుర్గప్ప, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. రాజు లు విమర్శించారు.బుధవారం నాడు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు దివ్యాంగుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అయితే కార్యాలయంలో ఎంపీడీఓ లేకపోవడంతో అయన రావాలని వచ్చేంత వరకు ధర్నా విరమించేది లేదని చెప్పడం తో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అయినా వారు పట్టువిడువక, సమయానికి రావాల్సిన ఎంపీడీఓ మధ్యాహ్నం అయినా రాలేదని కనుక ఆయనను సస్పెండ్ చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాజు, గోపాల్, దుర్గప్ప లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంచి ఇస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీ ప్రకారం అమలు చేస్తున్నప్పటికీ చాలా గ్రామాల్లో అన్ని అర్హతలు ఉన్న వికలాంగులకి రీ వెరిఫికేషన్ పేరుతో నిజమైన అర్హులకు కూడా ఫించన్ తొలగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని వారినీ తొలగించడంలో ఎలాంటి అభ్యంతరం లేదని కానీ నిజమైన అర్హత కలిగిన వారిని తొలగించడం అన్యాయమని వారు విమర్శించారు. చాలా మంది పుట్టుకతో వికలాంగులు అయినప్పటికీ గతంలో ఫించన్ వస్తున్నప్పటికీ ఇప్పుడు తొలగించడం అన్యాయమని ఇలా నిజమైన అర్హులు ఫించన్ పై ఆధారపడి జీవిస్తున్నారని, వారి పింఛన్ తొలగించడం బాధాకరమన్నారు. నిజమైన అర్హులు జిల్లావ్యాప్తంగా చాలామంది ఫించన్ పోయి తీవ్ర ఆందోళన చెందుతున్నారని, దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిజమైన అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వికలాంగుల నాయకులు తాయ్యన్న, రాజేష్, ఏఐవైఎఫ్ నాయకులు మహేష్ బాబు, ప్రతాపు, హనుమంతు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**బాపట్ల – నవభూమి :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు ను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దోనేపూడి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాపట్ల టౌన్ లోని పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు తో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆధునిక భారత స్ఫూర్తి దాత దూరదృష్టితో ఆధునిక భారతదేశ నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఐటీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశారని ప్రధాన మంత్రి నుంచి సర్పంచ్ వరకు నిధులను మళ్లించి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా గ్రామాల్ని అభివృద్ధి చేశారన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని కంప్యూటర్ రంగంలో భారతదేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లిన మహనీయుడని ఆయన కొనియాడారు.యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కలిపించి భారతదేశ రాజకీయాల్లో యువతని ప్రోత్సహించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అన్నారు. దేశానికి సంబంధించి రక్షణ రంగంలో రాజీ లేకుండా అభివృద్ధి చేశారు ఎల్టిటి ఉగ్రవాదుల చేతిలో వీరమరణం పొంది అమరులైనారన్నారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిబోయినా గిరి, బహుజనశక్తి బాపట్ల పట్టణ అధ్యక్షులు గోళ్ళమూడి కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదపాల సుబ్బారెడ్డి, దగ్గుమల్లి రాజు, మాజీ కౌన్సిలర్ నక్కల రాంబాబు,యుగంధర్,దాసు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

### లింగారెడ్డి పల్లె గ్రామములో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో

# పాల్గొన్న ఏడిఏ మురళీధర్ రెడ్డి




**కాశినాయన ఆగస్టు 20 (నవభూమి):** కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామములో ఏ.డి.ఏ.మురళిధర్ రెడ్డి మరియు ఏ. ఓ. చంద్ర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పెట్టు బడి తగ్గించి పంటల దిగుబడి, ఆదాయం పెంచడమే లక్ష్యము గా రైతులకు మేలు జరిగే విదంగా తెలియ జేశారు. అలాగే నరసింహ రెడ్డి వరి పైరు పరిశీలించి సస్య రక్షణ చర్యలు గురించి ఉల్లి పంటలో చీడ పురుగులు మరియు వాటి సస్య రక్షణ నివారణ చీడ పీడల నియంత్రణ గూర్చి ఏ.ఓ. చందమోహన్ రెడ్డి తెలియ జేశారు. అదే ప్రకారము వరి లో ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతుల కు తెలపబడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో జడ్. బి. ఎన్. ఎఫ్. సిబ్బంది మరియు గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రి సోమన్నను కలిసిన ఎంపీ అంబికా



**అనంతపురం ఆగస్టు 20 నవభూమి:** న్యూఢిల్లీలో బుధవారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర రైల్వే జలశక్తి శాఖ సహాయ మంత్రి వీరన్న సోమన్నని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రెండు ప్రధాన అంశాలపై మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు..రైతుల భూములపై ప్రతిపాదిత రైల్వే ట్రాక్ సమస్య..అనంతపురం జిల్లా గుంతకల్లు మండలంలోని దొనుముక్కల, తిమ్మాపురం, కోనకొండల, జి.కొట్టల గ్రామాల రైతులు ఇప్పటికే జాతీయ రహదారి నిర్మాణంతో భూములు కోల్పోయారని, ఇప్పుడు ప్రతిపాదిత రైల్వే ట్రాక్ వారి పంట పొలాల మీదుగా వెళ్ళితే జీవనోపాధి దెబ్బతింటుందని ఎంపీ వివరించారు.రైల్వే ట్రాక్ మార్గాన్ని పునరాలోచించి, రైతులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.నర్సాపురం – ధర్మవరం ఎక్స్‌ప్రెస్ (17247/17248) రైలు పొడిగింపు..ప్రస్తుతానికి ఈ రైలు ధర్మవరం వరకు మాత్రమే నడుస్తుందని, గుంతకల్లు వరకు పొడిగిస్తే అనంతపురం, గుంతకల్లు ప్రజలకు సులభ కనెక్టివిటీ కలుగుతుందని ఎంపీ పేర్కొన్నారు.ఈ పొడిగింపు వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు లాభపడటమే కాకుండా, ప్రాంతీయ వాణిజ్యం, పర్యాటకం, ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు.ధర్మవరం – గుంతకల్లు మధ్య ఇప్పటికే డబుల్ లైన్ ఎలక్ట్రిఫైడ్ ట్రాక్ ఉండటంతో సాంకేతికంగా కూడా ఇది సాధ్యమేనని తెలియజేశారు.. అలాగే హైదరాబాద్(కాచిగూడ) నుండి బెంగళూరు (యశ్వంతపూర్) వెళ్లే 20703/20704 వందే భరత్ రైలుకి హిందూపురం రైల్వే స్టేషన్ నందు హాల్టు కల్పించినందుకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నకి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతపురం ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి ఎంపీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత కె.సి హరి, సర్పంచ్ శ్రీరాములు, ఓబులేసు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.5 లక్షల ఎల్వోసి అందజేత




**మాడుగుల ఆగస్టు 21 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక గ్రామానికి చెందిన కొన్నేటి వెంకటరమణ అనారోగ్యం తో బాధపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కి తెలియడం తో వెంకటరమణ కు సిఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం 5 లక్షల రూపాయల ఎల్వోసీ నీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయ నిధి ద్వారా ఎంతో మంది బాధితులకు రక్షణ కవచంగా నిలిచిందని చెప్పారు.కావున సిఎం సహాయ నిధి ద్వారా వచ్చిన డబ్బులను వైద్య ఖర్చుల కు ఉపయోగించుకోవాలని ఆయనకు సూచించారు.ఈ కార్యక్రమం లో అద్దేపల్లి జగ్గారావు , మండల టీడీపీ కార్యదర్శి పుప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో కమిషనర్ అధికారులతో సమీక్ష



**అనంతపురం ఆగస్టు 20 నవభూమి:** కమిషనర్/టౌన్ వెండింగ్ కమిటీ ఛైర్మన్ వారి అధ్యక్షతన తేది 20 న ఉదయం టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం కమిషనర్ ఛాంబర్ నందు నందు నిర్ణయించడం జరిగినది.ఈ సమావేశం నందు చర్చించిన అంశాలు ఈ క్రింది విధముగా కలవు:అనంతపురం నగరపాలక సంస్థ నందు స్ట్రీట్ వెండర్ సర్వే ఆన్లైన్ నమోదు, స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డులు వెండింగ్ సర్టిఫికెట్ గురించి టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులతో చర్చించడం జరిగినది.కమిషనర్ మాట్లాడుతూ స్ట్రీట్ వెండర్ సర్వే నందు నమోదు స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డులు వెండింగ్ సర్టిఫికెట్ లు పూర్తి చేయాలి ఆదేశించారు.అలాగే టౌన్ వెండింగ్ జోన్లలో మార్పులు గురించి టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు తో చర్చించడం జరిగినది.ఈ సమావేశం నందు స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ పై చర్చించడం జరిగినది.ఈ పథకం ముఖ్య ఉద్దేశం పట్టణ రద్దీని తగ్గించడం మరియు క్రమబద్ధమైన వ్యాపార పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా చక్కగా వ్యవస్థీకృతమైన నియంత్రిత వీధి విక్రయ వ్యవస్థను నిర్ధారించడం. మెరుగైన ఉత్పాదకత కస్టమర్ నిశ్చితార్థం కోసం విక్రేతలను డిజిటల్ సాధనాలు సౌకర్యాలతో సన్నద్ధం చేయడం, పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాలు మరియు పద్ధతులను అవలంబించడం ద్వారా పర్యావరణ స్థిరత్వాన్ని పెంపొందించడం. శుభ్రమైన, సురక్షితమైన మరియు అందుబాటులో ఉండే విక్రయ స్థలాలను అందించడం ద్వారా విక్రేత కస్టమర్ పరస్పర చర్యను మెరుగుపరచడం, మహిళలు, అట్టడుగు వర్గాలకు చెందిన మరియు విభిన్న సామర్థ్యం గల విక్రేతలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమ్మిళిత వృద్ధికి మద్దతు జరుగుతుంది కమిషనర్ తెలియచేయడమైనది.ఈ సమావేశం నందు శ్రీ రంగ స్వామి .మంజులమ్మ ఎస్. . భవాని టెక్నికల్ ఎక్స్పర్ట్, పి.కాటమయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లు, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు సమావేశం నందు పాల్గొనడం జరిగినది.

## రేపటి నుంచి డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన



**ఒంగోలు నవభూమి:** మెగా డీఎస్సీలో భాగంగా ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ వేగవంతమవుతోంది. ఫలితాలను ప్రకటించిన పాఠశాల విద్యాశాఖ ఖాళీలపై దృష్టి కేంద్రీకరించింది. సోమవారం అన్ని జిల్లాల నుంచి టీచర్ పోస్టుల ఖాళీలను స్వీకరించిన విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం మంగళవారం వాటిని ధ్రువీకరించింది. డీఎస్సీలో ప్రకటించిన ఖాళీలకు అనుగుణంగా ప్రక్రియను చేపట్టనున్నారు. పాఠశాలల ఎంపికకు కసరత్తు ప్రారంభమైంది. నో టీచర్ స్కూళ్లు, బదిలీ అయి రిలీవర్ లేని కారణంగా అదే పాఠశాలల్లో పనిచేస్తున్న పోస్టులు, 50శాతం లోపు టీచర్లు ఉన్న పాఠశాలలకు కొత్త వారిని కేటాయించనున్నారు. డీఎస్సీలో ప్రతిభ చూపి అత్యధిక మార్కులు సాధించి మెరిట్ జాబి తాలో మొదట నిలిచిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనను ఈనెల 21న నిర్వహించనున్నారు. గతంలో మాదిరి టీచర్ పోస్టులకు ఎంపికైన వారి సర్టిఫికెట్లు కాకుండా మెరిట్‌లో ముందున్న వారిని పరిశీలనకు ఆహ్వానిస్తున్నారు. అందుకు 1:1 నిష్పత్తి ప్రకారం ఒక పోస్టుకు ఒక అభ్యర్థినే ఆయా రిజర్వేషన్ల ప్రాతిపదికగా ఎంపిక చేస్తున్నారు. పరిశీలనలో అన్నీ సక్రమంగా ఉన్నట్లు తేలిన తర్వాత పోస్టులకు అర్హులను ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులు డీఎస్సీ దరఖాస్తులో తాము పేర్కొన్న విద్యార్హతలు, రిజర్వేషన్లు, ఇతర వివరాలకు సంబంధించిన సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. అన్ని ఒరిజనల్ ధ్రువీకరణ పత్రాలతో పరిశీలనకు హాజరుకావాలి 14 కమిటీల ఏర్పాటు జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు 14 కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి దానిలో ఒక ఎంఈవో, ఒక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు, ఒక డిప్యూటీ తహసీల్దార్‌తోపాటు కంప్యూటర్ నైపుణ్యం ఉన్న ఒక టీచర్‌ను నియమించారు. ఒక్కో కమిటీ 50 మంది టీచర్ల సర్టిఫికెట్లను పరిశీలించనుంది.

# ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర నిధులు పెంచాలి



**నెల్లూరు,ఆగస్టు 20,(నవభూమి):**రాజ్యసభలో జీరో అవర్ లో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం మరింత నిధులు కేటాయించాలని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ డిమాండ్ చేశారు.2019%-%2024 మధ్యకాలంలో కేంద్రం విస్తారంగా నిధులు కేటాయించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని సక్రమంగా వినియోగించకపోవడంతో ప్రజలు పథకాల నుండి తగిన లబ్ధి పొందలేకపోయారని తెలిపారు.2019-20లో ?372 కోట్ల నుండి 2023%-%24లో ?6,530 కోట్ల వరకు కేటాయింపులు పెరిగినా, 2022%-%23 లో ఒక్క రూపాయి కూడా డ్రా చేయలేదని, 2023%-%24లో కేవలం ?793 కోట్లు మాత్రమే వినియోగించబడినట్లు ఆయన చెప్పారు. ఫలితంగా గ్రామీణ గృహాల్లో ట్యాప్ కనెక్షన్లు కేవలం 74 శాతం మాత్రమే ఉండగా, జాతీయ సగటు 81 శాతం ఉందని వివరించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన%-%అర్బన్ కింద ఆంధ్రప్రదేశ్‌లో 19.47 లక్షల ఇళ్లలో కేవలం 10.79 లక్షల ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని,దాదాపు తొమ్మిది లక్షల ఇళ్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని బీద మస్తాన్ రావు యాదవ్ తెలిపారు.అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఇప్పటికే 2025%-%26 లో ?2,424 కోట్లు పొందిందని, ఇళ్ల నిర్మాణం వేగవంతమవుతోందని అన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన%-%గ్రామీణ కింద 2.46 లక్షల ఇళ్ల లక్ష్యానికి గాను కేవలం 88,623 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని, ఇది కేవలం 36 శాతం మాత్రమేనని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 2.80 కోట్ల ఇళ్లు పూర్తయిన నేపథ్యంలో ఇది చాలా వెనుకబడిన స్థితి అని వ్యాఖ్యానించారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద 4.64 కోటి ఆరోగ్య ఐడీలు ఇచ్చినప్పటికీ ఆసుపత్రుల స్థాయిలో అమలు బలోపేతం చేయడానికి కేంద్రం నుంచి మరింత నిధులు, శిక్షణ మరియు సాంకేతిక సహకారం అవసరమని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ముందస్తు నిధులు, సాంకేతిక సహకారం కేంద్రం అందించకపోతే లక్ష్యాలు చేరుకోవడం కష్టమవుతుందని శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ గారు రాజ్యసభలో స్పష్టం చేశారు. కనుక కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్కువగా ఆర్థిక సహాయం వెంటనే చేయాలని కోరారు.

# జలకళ



**ఒంగోలు, నవభూమి:** జిల్లాలో ఇటీవలి వరకు సకాలంలో వర్షాలు కురవ0 పంటల సాగు ఆశించిన మేర ముందుకు సాగలేదు. గత వారం నుంచి ఒకవైపు వర్షాలు, మరోవైపు ముందస్తుగా సాగర్ నీటి రాకతో నీటి వన రులు జలకళను సంతరించుకుంటున్నాయి. పశ్చిమాన కుండపోత వానలతో తొనికిసలాడుతున్నాయి. జిల్లాలో సాధారణంగా జూన్ ఆరంభం నుంచి ఆగస్టు వరకు సుమారు 237.8 మి.మీ వర్షపాతం నమోదవుతుంది. అయితే ఈసారి ఇప్పటివరకు సుమారు 203 మి.మీ మేర వర్షం కురిసింది. ఈనెలలో ఇంకా 10 రోజులు ఉండగా సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అయితే జూన్‌లో 35శాతం లోటు, జూలైలో అధికంగా వర్షం పడినప్పటికీ అదునులో కురవకపోవడం, ఈ నెలలో తొలి రెండు వారాలు వాన జాడలేకపోవంతో పంటల సాగు ముందుకు సాగలేదు. దాని వల్ల ఖరీఫ్ సాధారణ విస్తీర్ణంలో ఇప్పటి వరకూ 20శాతం మించి పంటలు సాగు చేయలేకపోయారు.అల్పపీడన ప్రభావంతో..అల్పపీడన ప్రభావంతో వారం నుంచి పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షా లతో నీటి వనరులు కళకళలాడుతున్నాయి. ఈనెలలో 92.0 మి.మీ సాధారణ వర్షపాతం కాగా ఇప్పటివరకు 53.3 మి.మీ కురవాలి. అలాంటిది 73.4 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. అందులో ఈ వారంలోనే సుమారు 50 మి.మీపైన కురిసింది. మార్కాపురం, గిద్దలూరు కనిగిరి, కొండపి, సంతనూతలపాడు, దర్శి నియోజకవర్గాల్లోని అత్యధిక మండలాల్లో భారీ వర్షాలు కురిశాయి. ప్రత్యేకించి నల్లమల అటవీ సమీప మండల్లోనూ నల్లమల అడవిలోనూ ఇటీవల కుండపోత కురిసింది. దీంతో అటవీ సమీపంలో ఉండే తీగలేరు వాగు, దొంగల వాగు, జంపలేరు, సగిలేరు, ఎమిలేరు వంటి వాటికి భారీగా వరద నీరు వస్తోంది. గుండ్లకమ్మలోనూ భారీగా నీరు ప్రవహిస్తోంది.కంభం చెరువుకు నీరు రాచర్ల మండలంలోని రామన్న కత్తువలోకి భారీగానే నీరు చేరగా అక్కడి నుంచి కంభం చెరువుకు, గుండ్లకమ్మ ద్వారా నీరు వస్తోంది. జంపలేరు ద్వారా కూడా కంభం చెరువుకు ప్రవాహం కొనసాగుతోంది. దోర్నాల, పెద్దారవీడు, మార్కాపురం, పొదిలి మండలాలతోపాటు కనిగిరి, కొండపి, దర్శి నియోజవకర్గాల్లోని పలు చెరువులకు నీరు చేరింది. పాలేరు, ముసి నదుల్లోనూ నీటి ప్రవాహాలు కనిపిస్తున్నాయి. దర్శి నియోజకవర్గం ద్వారా గుండ్లకమ్మకు నీరు వచ్చే చిలకలేరు, దోర్నపు వాగుల్లో ప్రవాహం పెరిగింది.సాగర్ ఆయకట్టు కళకళ సాగర్ కాలువల నీరు సాధారణం కన్నా ఈ ఏడాది దాదాపు నెల ముందే వచ్చింది. అది కూడా కాలువల సామర్థ్యం మేర సరఫరా జరిగింది. ప్రస్తుతం కూడా కాలువల్లో భారీగానే నీటి ప్రవాహం ఉంది. దీంతో వాటి ఆధారంగా జిల్లాలో దర్శి, సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాల్లో ఉన్న 200పైగా నోటిఫైడ్, నాన్ నోటిఫైడ్ చెరువులు, ఈ ప్రాంతాల్లో ఉండే వాగులు, వంకల్లో నీరు చేరింది. ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలోని పెద్ద ఎస్ఎస్ ట్యాంకులు కూడా నిండాయి. సాగర్ కాలువ దిగువన చీమకుర్తి సమీపంలో ఉన్న రామతీర్థం రిజర్వాయర్ నిండుకుండలా మారింది. సుమారు 1.50 టీఎంసీల సామర్థ్యం ఉన్న ఆ రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండటంతో దిగువ కాలువలకు కూడా నీటిని వదిలారు.

# సీపీఐ సభలకు భారీ ఏర్పాట్లు



**ఒంగోలు, నవభూమి:** ఒంగోలు వేదికగా ఈనెల 23 నుంచి 25 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర 28వ మహాసభలు జరగనున్నాయి. అందుకు ఆ పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రతి మూడేళ్లకు ఒకసారి గ్రామస్థాయి నుంచి అఖిల భారత స్థాయి వరకు సీపీఐ, సీపీఎం ఇతర వామపక్షాలు సంస్థాగత నిర్మాణంలో భాగంగా మహాసభలను నిర్వహిస్తుంటాయి. సెప్టెంబరులో పంజాబ్ రాజధాని చండీగఢ్‌లో సీపీఐ జాతీయ మహాసభలు జరగనుండగా ఈ లోపు రాష్ట్ర స్థాయిలోనూ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అన్ని జిల్లా మహాసభలు పూర్తికాగా ఆయా జిల్లాలు, పార్టీ రాష్ట్ర, కేంద్రం నుంచి సుమారు 550 మంది ప్రతినిధులు ఒంగోలులో జరిగే మహాసభలకు హాజరుకానున్నారు. గత మూడేళ్లుగా రాష్ట్రంలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాలు, ప్రస్తుత ప్రభుత్వాల తీరు, ప్రజా సమస్యలు, వాటి పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనతోపాటు రానున్న మూడేళ్ల కాలానికి పార్టీ నూతన నాయకత్వం ఎంపిక ఈ మహాసభల్లో జరగనున్నాయి.భారీ ర్యాలీ, బహిరంగ సభ మూడు రోజుల పాటు జరిగే మహాసభల ప్రారంభ సందర్భంగా తొలి రోజైన 23న జిల్లాతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే సీపీఐ శ్రేణులతో నగరంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు నెల్లూరు బస్టాండు సెంటర్‌లోని మునిసిపల్ స్కూలు నుంచి అద్దంకి బస్టాండు సమీపంలోని కూరగాయల మార్కెట్ మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. అనంతరం అక్కడ బహిరంగ సభ ఉంటుంది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షతన జరిగే ఈ సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఇతర నాయకులు పాల్గొననున్నారు. అనంతరం 24, 25 తేదీల్లో ప్రతినిధుల సభలు జరుగుతాయి. దేశంలో సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా మహాసభల నిర్వహణతోపాటు యంగ్ కమ్యూనిస్టు కార్యకర్తలతో ర్యాలీలో కవాతు నిర్వహించేలా శిక్షణ ఇస్తున్నారు.ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం తొలిసారి వామపక్ష పార్టీ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరగనుండటంతో జిల్లాలో సీపీఐతోపాటు ఇతర వామపక్ష అభ్యుదయ వర్గాలు ఈ ఏర్పాట్లలో భాగస్వామ్యవుతున్నారు. సీపీఐ శ్రేణులు ఇప్పటికే వివిధ రూపాలలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాయి. ప్రజానాట్యమండలి కళాకారుల బృందం జిల్లా అంతటా ప్రదర్శనలు ఇచ్చింది. ఇదిలా ఉండగా మూడు రోజుల ముందు నుంచే ప్రజా కళా ఉత్సవాల పేరుతో స్థానిక సీవీఎన్ రీడింగ్ రూం ఆవరణలో సాయంత్రం కళా ప్రదర్శనలు, చర్చాగోష్టిలు ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 20 నుంచి 22 వరకు రాష్ట్ర ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరగనున్నాయి. తెలుగు రాష్ట్రాలలో ప్రజా కళాకారులు, కవులుగా గుర్తింపు ఉన్న ప్రముఖులు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కళాకారులు, నాయకులు హాజరవుతున్నారు. అలాగే 23న జరిగే ర్యాలీలోనూ కళాకారులు భారీగా పాల్గొననునాఅ్నరు. ఇదిలా ఉండగా జిల్లాకు చెందిన ప్రముఖ కమ్యూనిస్టు నేత నల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షుడిగా జిల్లాలోని సీపీఐ ముఖ్యనేతలు, అభ్యుదయవర్గాల వారితో ఏర్పడిన ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# ఉసురు తీసిన సరదా

**కనిగిరి, నవభూమి: :** ఇద్దరు స్నేహితుల సరదా వారి ప్రాణాలను బలి తీసుకుంది. రెండు కుటుంబాలకు కడుపు కోతను మిగిల్చింది. ఈ ఘటన కనిగిరి మండలంలోని పునుగోడు వద్ద మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కనిగిరిలోని నక్కలతిప్ప ప్రాంతానికి చెందిన బొందలపాటి శివ ప్రసాద్ (19), శంఖవరం గ్రామానికి చెందిన ఏనుగంటి ఎర్రయ్య (18) స్నేహితులు. వీరి రువురూ స్థానిక ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నారు. సీఎస్‌పురంలోని భైరవకోన జలపాతాన్ని చూసేందుకు వెళుతున్నామంటూ ఆదివారం ఉదయం శివప్రసాద్ వాళ్ల నాయనమ్మకు చెప్పి బైక్‌పై వెళ్లారు. కానీ స్నేహితులకు మాత్రం ఈత కొట్టేందుకు వెళ్తున్నామని తెలిపారు. మంగళవారం మధ్యా హ్నం పునుగోడు చెరువులో శవాలై తేలారు.పునుగోడు చెరువులో పడి..భైరవకోనకు అని బయల్దేరిన శివప్రసాద్, ఎర్రయ్య పునుగోడు గ్రామంలోని చెరువు వద్దకు వెళ్లారు. వారి బైక్‌ను, వారి వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్‌లను ఒడ్డున ఉంచి అక్కడే ఉన్న తెప్పను తీసి దానిలో ఎక్కారు. చెరువులో కొంతదూరం వెళ్లాక తెప్ప తిరగబడటంతో చెరువులో పడిపోయారు. ఈత రాకపోవడంతో మృతిచెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా ఒడ్డున ఉన్న సెల్‌ఫోన్లను చెరువును చూడటానికి వచ్చిన సీఎస్‌పురం ప్రాంతానికి చెందిన వ్యక్తులు తీసుకుని అక్కడి పోలీస్‌స్టేషన్‌లో అప్పజెప్పారు. సీఎస్‌పురం ఎస్ఐ నాయక్ ఇచ్చిన సమాచారంతో కనిగిరి పోలీసులు మంగళవారం చెరువు వద్దకు చేరుకున్నారు. మత్స్యకారులను విచారించగా తమ తెప్ప నీటి మధ్యలో తిరగబడి ఉందని, వెళ్లి తెచ్చుకున్నామని తెలిపారు. దీంతో గజ ఈతగాళ్లను పిలిపించి వెతికించగా విద్యార్థుల మృతదేహాలు దొరికాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేగటంతోపాటు మృతుల కుటుంబాల్లో విషాదచాయలు అలముకున్నాయి. డీఎస్పీ సాయిఈశ్వర్‌యశ్వంత్, సీఐ ఖాజావలి, ఎస్ఐ టి.శ్రీరాం, ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ రవిశంకర్, పోలీసు, రెవెన్యూ సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకున్నారు.

## జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలి



**అనంతపురం, ఆగస్టు 20 నవభూమి:** జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం 30 ఎకరాల వరకు భూమి కావాల్సి ఉండగా, కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో ఉన్న సర్వే నంబర్ 169/170లో ఉన్న 30.75 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయం కోసం అవసరమైన ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కంబదూరు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా సందర్శించి ఆర్డీఓ, తహసీల్దార్, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.లితదనంతరం కంబదూరు మండలంలోని పాళ్లూరు రెవెన్యూ గ్రామం పరిధిలోని గొల్లపల్లి, చెర్లోపల్లి గ్రామాల మధ్యలో సర్వే నంబర్ 242లో ఉన్న 158 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గురువారం మరోసారి భూమిని పరిశీలించాలని ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని ఎకరాల భూమి అందుబాటులో ఉంది, తదితర వివరాలను మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ భూగర్భజలాలు ఎంతలోతులో పడుతుంది, ఇతర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, డిఇ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ బాలకిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బెహలూల్ షా ఖాద్రీ షహీద్ గంథం వేడుకలు

### గంథం సమర్పించిన పీఠాధిపతి షేక్ షా వలీ

### సర్వాంగ సుందరంగా ముస్తాబైన దర్గా



**పెనుకొండ,ఆగస్టు 20 నవభూమి:** పట్టణ సమీపంలోని జాతీయ రహదారి పక్కన వెలసిన హజ్రత్ సయ్యద్ బెహలూల్ షా ఖాద్రీ షహీద్ స్వామి వారి 828వ గంధం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున దర్గా పీఠాధిపతి ఆదోని షక్ షా వలీ ఇంటి నుంచి గంధం ను ప్రదర్శనగా తలపై పెట్టుకొని దర్గా వద్దకు చేరుకున్నారు. ఫక్కీర్లు డప్పులు వాయిస్తూ చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు గంధపు గది లో బెహెలూల్ షా బాబా ను స్మరిస్తూ పాడిన ఖవ్వాలీ విశేషంగా ఆకట్టుకుంది. పీఠాధిపతి గలఫ్ తోపాటు స్వామి సమాధికి గంధం సమర్పించారు. అంతకుముందు రాత్రి దర్గా కు విచ్చేసిన భక్తులకు భోజన సౌకర్యం కల్పించారు. ఉదయం ప్రత్యేక ప్రార్థనల అనంతరం దర్గా వద్ద భక్తులకు ప్రసాదాలు అందజేశారు. విద్యుత్ దీపాలంకరణ తోపాటు స్వామి వారి సమాధి వద్ద సాయంత్రం ప్రత్యేక పూలతో దర్గా ను అలంకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, ఏజీపీ భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ యూ.డీ కుళ్ళాయప్ప, జీ.కె ప్రకాష్ జనసేన బాబా తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా రేషన్ పంపిణీ

**ఒంగోలు నవభూమి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పంపిణీ వ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టింది. పక్కాగా సరుకుల పంపిణీకి చర్యలు చేపట్టింది. తాజాగా బయోమెట్రిక్ (వేలిముద్రలు వేసే మిషన్) స్థానంలో సాంకేతిక పరిజ్ఞానంతో (లేటెస్ట్ అప్‌డేట్) స్మార్ట్‌మిషన్‌ను అందుబాటులోకి తెస్తోంది. దీని ద్వారా కార్డుదారులు సత్వరమే రేషన్ సరుకులు తీసుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం బయోమెట్రిక్ మిషన్ ద్వారా వేలిముద్రలు పడక గంటల తరబడి షాపుల వద్దనే పడిగాపులు కాయాల్సివస్తోంది. కొత్త విధానంలో అలాంటి ఇబ్బందులు తొలగిపోనున్నాయి.కార్డు స్కాన్‌తో సరుకులు కార్డుదారులు చౌకధరల దుకాణాల వద్దకు వెళ్లాక వేలిముద్రలు పడకపోతే ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మిషన్ ద్వారా రైస్‌కార్డును స్కాన్ చేసి రేషన్ ఇస్తారు. దీని వలన రేషన్ పక్కదారి పట్టకుండా నిలువరించడంతోపాటు కార్డుదారులకు సులభతరంగా సరుకులు పొందవచ్చని అధికారులు చెప్తున్నారు. ఇప్పటి వరకు ప్రస్తుతం ఉన్న కార్డులతోనే బియ్యం ఇస్తుండగా వచ్చేనెల నుంచి కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డులు ప్రింట్ చేసిన సంస్థలకు మండలాల వారీ చిరునామాలు కూడా ఇచ్చారు. అవి నేరుగా మండలాలకు చేరిన తర్వాత పంచాయతీల వారీగా విభజించి పౌరసరఫరాల శాఖ అధికారుల ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.మార్పులు, చేర్పులకు భారీగా దరఖాస్తులు రేషన్ కార్డుల్లో చేర్పులు మార్పులకు ప్రభుత్వం అవకాశం కల్పించడంతో జిల్లావ్యాప్తంగా 94,129 దరఖాస్తులు వచ్చాయి. అందులో ప్రస్తుతం ఉన్న కార్డుల్లో సభ్యుల చేర్పుల కోసం అత్యధికంగా 65,737 ఉన్నాయి. వాటిలో 39,722 దరఖాస్తులను అధికారులు ఆమోదించగా 7,002 తిరస్కరించారు. మిగిలినవి విచారణలో ఉన్నాయి. కొత్త రైస్‌కార్డుల కోసం 10, 457 దరఖాస్తులు అందగా 6,717ను ఆమోదించారు. 3,454 తిరస్కరించారు.